కొలతల ప్రకారమే పనిచేయాలి

విశాలాంధ్ర-రేగిడి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొలతలు ప్రకారం పనిచేసినట్లయితే రోజుకు 257 రూపాయలు కూలి వస్తుందని ఏపీవో సంకాబత్తుల హరినాథ్ అన్నారు. శనివారం వెంకంపేట పంచాయతీ మీసాలు డోలపేట గ్రామం లో ఎర్రచెరువు లో పనిచేస్తున్న వేతనదారులతో మాట్లాడారు. ప్రతి రోజూ ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ లో తప్పనిసరిగా హాజరు, ఫొటో అప్లోడ్ చేస్తేనే వేతనాలు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో టీఏ రాంబాబు, ఎఫ్ఏ నారాయణ రావు, మేట్లు, పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-బాడంగి/తెర్లాం: బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా దివ్యాంగులకు ఉన్న చట్టాలు హక్కులపై అవగాహనా ర్యాలీ జరిగింది. బడివయసు ఉన్న ప్రతి దివ్యాంగుడు పాఠశాలలో చేరాలని వారికోసం ప్రభుత్వం రవాణా భత్యం స్టైఫండ్ ఇంటివద్దకే విద్య ఉచిత ఫిజియో, స్పీచ్ థెరపీలు, ఉపకరణాలు స్కాలర్షిప్ వంటి అనేక సౌకర్యాలు కల్పిస్తుందని జడ్పీటిసి పెద్దింటి రామారావు, ఎంపిపి బోగి గౌరి, ఎంఈఓ కృష్ణమూర్తి, హెచ్ఎం త్రినాథరావు తెలిపారు.వివిధ పోటీలో గెలుపొందిన దివ్యాంగులకు అతిధులు ద్వారా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు భవిత ఐఈఆర్పీలు సత్యన్నారాయణ, ప్రసాద్, తల్లిదండ్రులు హాజరయ్యారు.

సముచిత స్థానంతో గౌరవమిద్దాం

శృంగవరపుకోట: అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని గ్రీన్ ఎర్త్ ఆర్గనైజేషన్ (జియో) ఆధ్వర్యంలో తలారి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం శనివారం జరిగినది. దివ్యాంగ విద్యార్థులచే కార్యక్రమాన్ని ప్రారంభింప జేసారు. ఈ సందర్భంగా జియో వ్యవస్థాపకులు బి.రామకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులకు సముచిత గౌరవమిచ్చి ప్రోత్సహిద్దాం అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.హెచ్. సురేష్ కుమార్, ఉపాధ్యాయులు యమ్.ఈశ్వర్రావు, టి.వి.సత్యవతి, యన్.సుశీల దేవి, బి.హృషీకేశ్, లాస్య శ్రీ, యోగిత, రంజిత్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మస్తైర్యాన్ని నింపుదాం

బొబ్బిలి: దివ్యాంగులలో ఆత్మ స్తైర్యాన్ని నింపి వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన భాద్యత అందరిపై వున్నదని రోటరీ క్లబ్ అధ్యక్షులు, నారాయణప్పవలస పాఠశాల హెచ్ఎం జెసి రాజు అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. సమగ్రశిక్ష ఆధ్వర్యం లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులకు ఫిసియోథెరఫీ సేవలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రత్యేక శ్రద్ధవహించాలి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: దివ్యాంగ విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని ఎంపీడీఓ జి గిరిబాల అన్నారు. నెల్లిమర్ల ఎమ్మార్సీలో శనివారం సమగ్రశిక్ష ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినో త్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీఓ గిరిబాల, తహాశీల్దార్ కెవి రమణరాజు, హాజరయ్యారు. సభకు ఎంఇఓ అంబళ్ల కృష్ణారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డి అశ్వని భవిత కేంద్రానికి తాగునీటి సౌకర్యం కల్పించేందుకు పైపులు, విద్యార్థులకు 16 జతల యూనిఫాం దానం చేశారు. కార్యక్రమంలో ఐఆర్ఇటి బెల్లాన అప్పలనాయుడు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం లాంటిది

ప్రతీఒక్కరూ ఓటుహక్కు కలిగిఉండాలి

కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-డెంకాడ: ఓటు వజ్రాయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి అన్నారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరూ ఓటుహక్కు పొందాలని ఆమె పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా స్థానిక లెండి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు సామూహిక ఓటుహక్కు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఎంతో అమూల్యమైనదని అన్నారు. 18 ఏళ్లు పైబడిన ప్రతీఒక్కరికీ ఓటుహక్కును కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరూ ఓటుహక్కు పొందాలన్న లక్ష్యంతో, ఓటుకోసం 17 ఏళ్లకే ముందుగానే తమ పేరు నమోదు చేసుకొనే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. ఇలా పేరు నమోదు చేసుకున్నవారికి, 18 ఏళ్లు నిండినవెంటనే ఓటు హక్కు కలుగుతుందని, అప్పుడు మరోసారి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని చెప్పారు. ఓటుకోసం నేరుగా ధరఖాస్తు అందజేయడంతోపాటు, ఆన్లైన్ ద్వారా కూడా దరఖాస్తు చేయొచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, శతశాతం ఓటుహక్కు పొందాలని కోరారు. ఓటుహక్కు కలిగిఉండటం ఒక సామాజిక స్పృహగా పౌరుల బాధ్యతగా పేర్కొన్నారు. వివిధ అంశాలపై విద్యార్థుల సందేహాలను కలెక్టర్ నివృతి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎంవి సూర్యకళ, నెల్లిమర్ల నియోజకవర్గ ఇఆర్ఓ ఎం.నూకరాజు, తాశీల్దార్ ఆదిలక్ష్మి, లెండి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వివి రామారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.హరిబాబు, ఇతర అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

3, 4 తేదీల్లో ఓటర్ల నమోదు ప్రత్యేక క్యాంపెయిన్

- ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు నోడల్ అధికార్లు

- కలెక్టర్ సూర్యకుమారి

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమం లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో ఈ నెల 3, 4 తేదీలలో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ సూర్య కుమారి ఒక ప్రకటన లో తెలిపారు. అందుకోసం విద్యార్థులకు అవగాహన కలిగించి ఓటర్లుగా నమోదు చేయడానికి ప్రతి కళాశాలకు ఒక నోడల్ అధికారి చొప్పున 61 మందిని జిల్లా కలెక్టర్ నియమించారు. జనవరి 1, 2023 నాటికీ 18 సంవత్సరములు నిండిన వారందరినీ ఓటర్లుగా చేర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి కళాశాల లో ఫారం-6 లను సరఫరా చేయడం జరిగిందని, డిసెంబర్ 8 వరకు ఓటర్ గా చేరుటకు అవకాశం కలదని, ఏ ఒక్క కళాశాలలో కూడా 18 ఏళ్ళు నిండిన వారు ఓటరు గా నమోదు కాకుండా ఉండకూడదని ఆదేశించారు. తహసిల్దార్లు, బి.ఎల్.ఓ లు నోడల్ అధికారులకు సహకరించాలని, ప్రతి తరగతి కి వెళ్లి వోటర్లు గా చేర్పించాలని కలెక్టర్ తెలిపారు. నోడల్ అధికారులు ప్రతి రోజు ఏ ఏ కళాశాలలను సందర్శించారు, ఎంత మందికి ఫారం %--% 6 ఇచ్చారు, ఎంతమందిని ఓటర్లుగా చేర్పించారనే సమాచారాన్ని సాయంత్రానికి అందజేయాలని సూచించారు.

సీతం కళాశాలలో ముగిసిన వెబ్ డెవలప్మెంట్ వర్క్షాప్

విశాలాంధ్ర-విజయనగరంటౌన్ : సీతం ఇంజినీరింగ్ కళాశాలలో గత వారం రోజుల నుండి జరుగుతున్న "వెబ్ డెవలప్మెంట్ యూజింగ్ పైథాన్ అండ్ యూజింగ్ జాంగో "వర్క్ షాప్ ఈ శనివారం తో ముగిసింది. సీతం కాలేజ్ మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ అండ్ కార్పొరేషన్ మధ్య ఉన్న ఒప్పందం మేరకు ఈ వర్క్ షాప్ ని సీతం కాలేజ్ లో నిర్వహించారు.శిక్షకులు శ్రీకన్య మరియు సంతోష్ వెబ్ పేజ్ ని ఎలా తయారు చెయ్యాలో వారం రోజుల విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా శిక్షకులు మాట్లాడుతూ విద్యార్థులు కేవలం పాఠ్యాంశాల కే పరిమితం కాకుండా ఇతర నైపుణ్యాల అభివృద్ధికి సీతం మేనేజ్ మెంట్ కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతం మేనేజ్మెంట్ శిక్షకులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగా ధిపతి డాక్టర్ టి. డివిఏ నాయుడు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వి.రామ్మూర్తి, కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి. శశి భూషణ రావు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీ హాస్టళ్లకు సొంత భవనాలను నిర్మాణాలు చేపట్టండి

ఏఐఎస్ఎఫ్ డివిజన్ సెక్రెటరీ రవికుమార్ డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి: మండలంలో పిరిడి, కలువ రాయి, బొబ్బిలి పట్టణంలో బీసీ హాస్టల్ లకు సొంత భవనాలు నిర్మించి బీసీ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బొబ్బిలి మండల ఉప తాసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల భారత విద్యార్థి సమైక్య డివిజన్ కార్యదర్శి బి రవికుమార్ మాట్లాడుతూ బొబ్బిలి మండల పరిధిలో ఉన్నటువంటి బీసీ హాస్టల్లకు ఇంతవరకు సొంత భవనాలు లేకపోవడం వల్ల సరైన మౌలిక వసతులు లేక విద్యార్థిని విద్యార్థులు తీవ్రమని ఇబ్బందులు పడుతున్నారని, నియోజకవర్గంలో దాదాపుగా అధిక సంఖ్యలో బీసీ నేతలే చట్టసభలకు వెళుతున్న ఈ నియోజకవర్గంలో బీసీ విద్యార్థులకు సొంత హాస్టల్ భవనాలకు కృషి చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే ప్రస్తుతం ఉన్న ప్రైవేట్ బిల్డింగుల్లో కనీస వసతులు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వారి కష్టాలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. పిరిడి గ్రామంలో ఉన్న ప్రభుత్వ వసతిగృహాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి సచివాలయాన్ని నిర్మించి అక్కడ ఉన్న చుట్టుపక్కల గ్రామాల బీసీ విద్యార్థులకు తీరని అన్యాయం చేశారన్నారు. బీసీ విద్యార్థులపై చిత్తశుద్ధి ఉన్నట్లయితే వెంటనే ఏదైతే అద్దె భవనాల్లో కొన సాగుతున్న బీసీ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించి వి విద్యార్థులకు న్యాయం చేయాలి లేని పక్షంలో విద్యార్థుల ఐక్యంచేసి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న బీసీ ఎస్సీ, ఎస్టీ వసతిగృహాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రగ్గులు దుప్పట్లు ట్రంకుపెట్లు వెంటనే మంజూరు చేయాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ఖాళీగా ఉన్న వార్డెన్ కమాటి లైట్ వాచ్మెన్ కుక్ పోస్టులను వెంటనే భర్తీచేయాలని సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి హరి, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పంటలు లాభదాయకం

విశాలాంధ్ర-కొత్తవలస: ప్రకృతి వ్యవసాయ పంటలు రైతులకు లాభదాయకంగా ఉంటాయని డి.పి.ఎమ్. ఆనందరావు తెలిపారు. చీడివలస క్లస్టర్ గొల్లలపాలెం గ్రామంలో రైతులు పండిస్తున్న పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు 365 రోజులు పంటలు పండించాలని సూచించారు. పండించిన నేలలో తేమ ఆరిపోకుండా వరి గడ్డితో కప్పి ఉంచాలని తెలిపారు. ఏక పంటలే కాకుండా, బహుళ పంటలైన టమోటా, గోరు చిక్కుడు, బరబాటి, తోటకూర, గోంగూర, చిక్కుడు వంటి పంటలను పండించడం వలన నేలలో నత్రజని శాతం పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా సూక్ష్మ జీవులు పెంపొంది, జీవ వైవిధ్యం పెరుగుతుందని, నేల సారవంతంగా తయారౌతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్.టి.కోటి, క్లస్టర్ సి.ఎ. శ్రావ్య, సబల కోఆర్డినేటర్ ఈశ్వర రావు, ఇంటర్నల్ కమ్యూనిటీ రీసెర్చ్ పెర్సన్ భవాని, క్లస్టర్ సి.ఆర్.పి. శ్యామల, ఫీల్డ్ కోఆర్డినేటర్ గోవింద రావు, రైతులు పాల్గొన్నారు.

గృహ ప్రవేశానికి సిద్ధంకండి

విశాలాంధ్ర-జామి: ప్రభుత్వ పరంగా ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులంతా నిర్మాణాలను పూర్తిచేసి త్వరితగతిన గృహప్రవేశాలు చేయాలని హౌసింగ్ ఎఇ చలుమూరి వెంకటరావు అన్నారు. హౌసింగ్డే కార్యక్రమాన్ని శనివారం భీమసింగి పంచాయతీ పరిదిలోని యాతపాలెంజగనన్న కాలనీలో నిర్వహించారు. స్థానిక సర్పంచ్ జొన్నాడ వెంకటలక్ష్మి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి తహశీల్దార్ జి. హేమంత్ కుమార్, ఎంపిడివో ఎం.సతీష్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈనెల 21 నుంచి సామూహిక గృహప్రవేశాలను నిర్వహిస్తామని, ఈ సమయానికి ఇళ్లను పూర్తిగా నిర్మాణం చేసిన వారు గృహ ప్రవేశానికి సిద్దంకావాలని సూచించారు. చాలా వరకు ఇల్లులు చివరి దశలో ఉన్నాయని వారు వెంటనే పూర్తి చేసేలా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇవోపిఆర్డి వై. లక్ష్మి, ఆర్డబ్ల్యుఎస్ జెఇ రొంగలి ఝాన్సీ, ఇతర అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

రామచంద్రపురంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండలంలో రాజుల రామచంద్రపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు ఆధ్వర్యంలో శనివారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ ప్రజలను దోచుకు తింటున్న తీరును ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పివివి గోపాలరాజు, మాజీ ఎంపీపీ బెజవాడ రాజేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దింటి మోహన్ రావు, బొండపల్లి మాజీ జెడ్పిటిసి బండారు బాలాజీ, గంట్యాడ పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు, తెలుగు యువత అధ్యక్షులు వేమలి చైతన్యబాబు, మజ్జి మహేష్ తదితర్లు పాల్గొన్నారు

దివ్యాంగులపై ఆదరాభిమానాలు చూపించాలి

విశాలాంధ్ర-రామభద్రపురం: దివ్యాంగులపై ప్రతి ఒక్కరూ ఆదరాభిమానాలు చూపించాలని మండల అధ్యక్షులు చొక్కాపు లక్ష్మణ రావు అన్నారు. శనివారము ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా ఎంఈఓ తిరుమల ప్రసాద్ అధ్యక్షతన దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సర్వ శిక్ష అభియాన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీ అచ్యుతరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-వేపాడ: ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అందిస్తున్న మద్దతు ధరను సద్వినియోగించు కోవాలని డీసీసీబీ చైర్మెన్ వేచలపు వెంకట చినరామునాయుడు అన్నారు. మండలంలోని నీలకంఠ రాజపురం సచివాలయంలో మండలం వ్యవసాయాదికారి సి.బి. యశ్వంతరావు అధ్యక్షతన చిన గుడిపాల, నల్లబిల్లి, వావిలపాడు గ్రామాల రైతులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. రైతులకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా మంచి ధర అందిస్తుందని రైతులు దళారీలను నమ్మి మోసపోవద్దని అన్నారు. మండల వ్యవసాయ అధికారి యశ్వంత్రావు, పిఏసియస్ అధ్యక్షులు వెచలపు రామమూర్తి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

లింగాదారిత వివక్షతకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-గంట్యాడ : లింగాదారిత వివక్షతకు వ్యతిరేకంగా పెనసాం పెదవేమలి గ్రామాలతో పాటుగా వివిధ గ్రామాలలో శనివారము విస్తృత ప్రచారం చేయడం జరిగిందని వెలుగు ఏపీఎం శ్రీనివాస్ అన్నారు జాతీయ ప్రచారంలో భాగంగా బాల్య వివాహాల వలన కలిగే అనర్ధాలు జెండర్ పై వాటి ప్రభావము సంబంధిత చట్టాలు పిల్లల కోసము వివిధ ప్రభుత్వ పథకాలు బాల్య వివాహ నివారణ చర్యలపై స్వయం సహాయక బృందాలతో ర్యాలీలు ప్రతిజ్ఞలు చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ క్రాంతి పదం సిబ్బంది సీసీలు చినబాబు ముత్యాల నాయుడు పాల్గొన్నారు.

ఒకటో తేదీన ప్రభుత్వం జీతాలు చెల్లించాలి : ఏపీటీఎఫ్

విశాలాంధ్ర-గరివిడి : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, పింఛన్ దారులకు ఒకటో తేదీ నాటికి జీతాలు,చెల్లించాలని ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ్రావు కోరారు. ప్రభుత్వం పక్షం రోజుల వరకు జీతాలు చెల్లిస్తుందని ఆ సాంప్రదాయాన్ని వెంటనే విడనాడాలని ప్రభుత్వానికి హెచ్చరించారు. ఉపాధ్యాయులను బోధ నేతర కార్యక్రమాలకు దూరంగా ఉంచాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మీసాల వెంకటరమణ, అచ్చం నాయుడు, జీవి రమణ,ఆనందరావు, జగన్నాథం, రవిశంకర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వండి

జగనన్న కాలనీలను సందర్శించిన సిపిఐ బృందం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్/పార్వతీపురం/బెలగాం: జగనన్న గృహ నిర్మాణానికి లబ్ధిదారులకు ఐదు లక్షలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కూరంగి మన్మదరావు డిమాండ్ చేసారు, శనివారం మండలంలోని నర్సిపురం సమీపంలో ఉన్న కారాడవలస గ్రామంలో జగనన్న కాలనీలో సీపీఐ బృందం పర్యటించి లబ్ధిదారులుతో మాట్లాడుతూ, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే సాయం సరిపోక గగ్గోలు పెడుతున్నారని అన్నారు జగనన్న కాలనీలలో చాలా గృహాలు పునాదులకే పరిమితం అయ్యాయని ఆయన అన్నారు. అక్కడున్న నివాసాలకు వెళ్లి లబ్ధిదారులను సిపిఐ బృందం అడిగి తెలుసుకుంది. ప్రభుత్వ సహాయం సరిపోక అదనపు భారం భరించలేక చాలామంది ఇల్లు కట్టుకోలేదని ఆయన అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న మాట్లాడుతూ ,ఈనెల 5న 1,80,000 నుండి 5 లక్షల రూపాయలు పెంచాలని టిట్కో గృహాలకు న్యాయం జరగాలని లబ్ధిదారులందరూ సోమవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ మరియు మండల తాహీశీల్దార్ కార్యాలయానికి తరలిరావాలని ఆయన కోరారు. గృహాలను పరిశీలించామని ఇంకా చాలామందికి ఇల్లు ఇవ్వాలని, కొన్ని ప్రాంతాల్లో ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని ఆయన కోరారు. సోమవారం నాడు లబ్ధిదారులందరూ కమిషనర్ కార్యాలయానికి తరలిరావాలని ఆయన కోరారు. ఈ బృందంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బుడితి అప్పలనాయుడు, ఈవీ నాయుడు, గరుగుబిల్లి సూరయ్య, సమితి సభ్యులు సింహాద్రి దుర్గారావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు,

అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ కలెక్టర్కు ఫిర్యాదు

విశాలాంధ్ర-పార్వతీపురం/ పార్వతీపురం టౌన్: ఇసుక అక్రమ రవాణా దందాలపై చర్యలు తీసుకోవాలని సిపిఐ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ ను కోరారు.అనంతరం వారు మాట్లాడుతూ సీతానగరం మండలం పెదబోగిలి మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ కంకనాపల్లి అరవింద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇసుక అక్రమ రవాణా, దందాలపై సిపిఐ దృష్టికి రాగా గత నెల 28వ తేదీన ఇసుక దంపులను పరిశీలన చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా స్థానిక మండల తహసిల్దార్ గారి దృష్టి కూడా చర్యలపై విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగిందని అయినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. పెదబోగిలి మేజర్ పంచాయతీ పరిధిలోగల సీతానగరం శివాలయం సమీపంలో సువర్ణముఖి నది ఇసుక రీచ్ నుండి అధికారులు లేని సమయంలో అనధికారికంగా ఆ పంచాయతీ ఉప సర్పంచ్ కంకణపల్లి అరవింద్ అధికారాన్ని చూపి ఇసుక అక్రమ రవాణా,దందాలకు పాల్పడుతు సహజవనాలను కొల్లగొడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కోడుతున్నారన్నారు. అటువంటి వారిపైన తక్షణమే విచారం జరిపి చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు,పార్టీ నాయకులు బుడితి అప్పలనాయుడు,తోట జీవన్న, గరుగుబిల్లి సూరయ్య,ఈదుబిల్లి వెంకట నాయుడు తదితరులు ఉన్నారు.

7న బీసీ గర్జన విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కురుపాం: ఈనెల7న విజయవాడలో నిర్వహించే జయహో బిసి మహా సభ విజయవంతం చేయాలని అన్ని మండలాల్లో నాయకులు ,కార్యకర్తలు పాల్గొనాలని ఎమ్మెల్యే పాముల. పుష్పశ్రీవాణీ దిశానిర్దేశం చేశారు. శనివారం తన నివాసంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో బీసీ నాయకులు, ప్రజా ప్రతినిదులు సమీక్ష నిర్వ హించారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు అండగా ఉన్న తీరు వివరించారు. ఈ నెల 7న విజయవాడలో జరగబోయే జయహో బీసీ మహాసభ ను విజయవంతం చేయాలని కోరుతూ అందరికీ దిశా నిర్దేశం చేశారు.

పెదభోగిలిలో కాలువాల్లో పూడికతీత

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని పెదభోగిలి గ్రామ పంచాయితీలో వలువీదుల్లో కాలువల్లో పూడికతీతను తీశారు. తీసిన పూడికను ట్రాక్టర్లు ద్వారా తరలిస్తున్నారు. అన్ని వీదుల్లో కాలువల్లో పూడికతీత తీస్తామని సర్పంచ్ తేరేజమ్మ గరికయ్య, ఈఓ వెంకటరావు చెప్పారు.

ప్రమాదాల నివారణకు నిఘా పెంచాలి

కలెక్టర్ నిశాంత్ కుమార్

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురంటౌన్: జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు నిఘా పెంచాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశం శని వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాద రహిత జిల్లాగా ఆవిర్భావం చెందాలన్నారు. రవాణా, పోలీస్ శాఖలు నిఘా పెంచాలని ఆయన అన్నారు. అధిక లోడ్, అతి వేగంగా డ్రైవింగ్ చేయడం, హెల్మెట్ ధరించక పోవడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, సీట్ బెల్ట్ వినియోగించక పోవడం, రాంగ్ రూట్ లో వెళ్ళడం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని నిఘా, పర్య వేక్షణ చేయాలని ఆయన సూచించారు. ఐరాడ్ లో అన్ని ఆసుపత్రులు చేరాలని కలెక్టర్ అన్నారు. గోశాలల ఏర్పాటుకు స్థలాలను జేసీ గుర్తిస్తారని చెప్పారు. జిల్లా రవాణా అధికారి ఎం.శశికుమార్ మాట్లాడుతూ రహదారి భద్రతా మాసోత్సవాలు వచ్చేవారం నుండి చేప డుతున్నట్లు తెలిపారు. పార్వతీపురం జిల్లా కేంద్ర ఆసుపత్రిలో ట్రామాకేర్ కేంద్రం ఏర్పాటుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గుర్తించి ప్రతిపాదనలు సమర్పించారని చెప్పారు. రహదారులు, భవనాలు శాఖ ఇంజినీరింగ్ అధికారి ఎం.జేమ్స్ మాట్లాడుతూ జిల్లా లో రాష్ట్ర రహదారుల పనులు 12, జిల్లా ప్రధాన రహదారుల పనులు 10 జరుగుతున్నాయని, జనవరి నాటికి పనులు పూర్తి అవుతాయని చెప్పారు. సీతానగరం బ్రిడ్జి పనులు దాదాపు 50 శాతం వరకు పూర్తి అయ్యాయని ఆయన అన్నారు. ఐ ఆర్ఏడి పోర్టల్ లో ప్రమాదాల వివరాలు అప్లోడ్ చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. జిల్లాలో ప్రమాదాల నివారణ నిఘాలో భాగంగా జిల్లా ఆవిర్భావం తరువాత 1131 కేసులను నమోదు చేశామని ఆయన వివరించారు. సమావేశంలో జేసీ ఓ.ఆనంద్, డి.ఎస్.పిలు ఏ.సుభాష్, జి.వి. కృష్ణా రావు, జిల్లా ప్రజా రవాణా అధికారి టి.వి.ఎస్.సుధాకర్, రవాణా సంఘం అధ్యక్షులు జి.వి.రమణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. టి. జగన్మోహన రావు, రవాణా శాఖ ఏఓ సీతారాం, జాతీయ రహదారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ వారధి జగనన్న : ఎమ్మెల్యే కళావతి

విశాలాంధ్ర-భామిని: జగనన్న సంక్షేమ వారధి అని, అర్హులందరికీ సంక్షేమ పథకాల వారధిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. ఈ మేరకు నులకజోడు గ్రామంలో శనివారం సర్పంచ్ కొత్తూరు ప్రసాద్ అధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం పాల్గొన్న ఆమె ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా అభివృద్ధి చెందిన నులకజోడు గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న భోజన, ఇతర మౌలిక సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మం ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. పేదల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పలు సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి అర్హులైన వారందరికీ అందిస్తున్నారని అన్నారు. స్థానికులు పలు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. మండల వైస్సార్సీపీ పార్టీ కన్వీనర్ తోట.సింహాచలం, ఎంపీపీ తోట.శాంతికుమారి, వైస్సార్సీపీ పార్టీ కార్యదర్శి కొవ్వాడ. చిరంజీవులు, వైస్ ఎంపీపీ- బొనగడ్డి.ధర్మారావు, మజ్జి.మోహన్, బొడ్డేపల్లి.ప్రసాద్, సాసుపిల్లి. విశ్వనాథం, ఎంపిటీసీ భూస.బాలకృష్ణ, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రూ. 80 కోట్ల తో శాశ్వత తాగునీటి సమస్యకు పరిష్కారం

సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలంలో త్రాగునీటి కల్పనకై 80 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి శాశ్వతంగా మంచినీటి సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మజ్జి శోభ రాణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశమును నిర్వహించి శాఖల వారీగా అభివృద్ధి సంక్షేమం పై ఆయా అధికారులతో క్షుణ్ణంగా సమీక్షను చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ ప్రతీ ఒక్క రైతు వద్ద నుంచి వారు పండించిన ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యము కొనుగోలులో ఏటువంటి మధ్యవర్తులకు అవకాశం లేదు అని మద్దతు ధర చెల్లించి ధాన్యం ప్రభుత్వమే సేకరించడం జరుగుతుందన్నారు. పార్వతిపురం నియోజకవర్గంలో సుమారుగా 8,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు 200 కోట్ల రూపాయలు వెచ్చించి ప్రభుత్వం కొనుగోలుకు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. ఒక్క పార్వతీపురం మండలంలోనే సుమారు 40 కోట్ల రూపాయలు వెచ్చించి ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్న విషయం అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల ఎంపీపీ మజ్జి శోభారాణి, ఏం సి చైర్పర్సన్ ఏం బాగ్యశ్రీ, వైస్ ఎంపీపీలు సిద్ధ జగన్నాథరావు, పూడు శంకర్రావు, ఎంపిడిఓ అఖిబ్ జావిద్ , మండల ఏ ఓ ఎల్ వి అప్పారావు, వివిధ గ్రామాల ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీరజవానులకు ఘనసత్కారం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని గెడ్డలుప్పి గ్రామానికిచెందిన ఇద్దరు వీర జవానులు కర్రి శివకుమార్, యాండ్రాపు కిషోర్ కుమార్ లు 18ఏళ్లపాటు ఆర్మీలో సుదీర్ఘసేవలు అందజేసి స్వచ్ఛంద పదవీ విరమణచేసి స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా వారిని గ్రామప్రజలు, యువత ఘనస్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ప్రాణ సమానమైన బాధ్యతలను సుదీర్ఘ కాలంపాటు నిర్వహించి బౌతికంగా పదవీ విరమణ పొందిన వారిమనసు ఎప్పుడు దేశ సేవకే పరితపిస్తుందని కొనియాడారు. గెడ్డలుప్పి కూడలి వద్ద కృషి విధ్యానికేతన్ విధ్యార్థులు ముందుగా జాతీయ పతాకాల తో స్వాగతం పలికారు. గెడ్డలుప్పి, బగ్గం దొరవలస, బల్లకృష్ణారాయపురం, కొత్త వలస గ్రామాల ప్రజాప్రతినిధులు, పెద్దలు వారి సేవలను కొనియాడారు.

బీసీ మహాసభను విజయవంతం చేయండి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం: ఈనెల 7వ తేదీన విజయవాడలో తలపెట్టిన బీసీల మహాసభలో ప్రతి కార్యకర్త నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనే ఎమ్మెల్యే అలజంగి జోగారావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం బీసీ ప్రజా ప్రతినిధులు, నాయకుల సమక్షంలో జయహో బిసి మహాసభకు సంబంధించిన పోస్టర్ ను విడుదల చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా బీసీ కులాలకు తగిన ప్రాధాన్యత లభిస్తుందన్నారు. బీసీలు అంటే బ్యాక్ వర్డ్ క్యాస్ట్ లు కాదని బ్యాక్ బోన్లుగా ముఖ్యమంత్రి చూస్తున్నారని తెలియజేశారు. 53 బిసి కులాల కార్పొరేషన్ల ద్వారా బీసీ కులాలకు న్యాయం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ముఖ్యంగా పార్వతీపురం నియోజకవర్గం లో ముఖ్య పదవులన్నీ కూడా బీసీ కులాలకు చెందిన వారికే ఇచ్చారని రానున్న రోజుల్లో కూడా వైసిపి పార్టీలో బీసీ కులాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం బిసి నాయకులు మూడు మండలాల పార్టీ అధ్యక్షులు, పార్టీ పట్టణ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు, నియోజకవర్గ బీసీ సంఘాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అదనపు బాధ్యతలు తగ్గించాలి

విశాలాంధ్ర-పాలకొండ: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామ సచివాలయాల నిర్వహణ ప్రజలకు అందుబాటులో ఉన్నప్పటికీ పాలకొండ అర్బన్ పరిధిలో 9 మంది ఏఎన్ఎంలు ఉండాల్సినప్పటికీ, కేవలం, 5గురు మాత్రమే నియమింపబడ్డారని, అర్బన్ పరిధిలో ఈ ఐదుగురు ఏఎన్ఎంలు పనిభారంతో అష్టకష్టాలు పడుతున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించిన 9 సచివాలయాల పరిధిలో మిగతా వారిని నియామకాలు జరపాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగులు సంఘం నాయకులు ఎన్ భారత్భూషణ్రాజు ఈ సందర్భంగా ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించారు. ఆయనతోపాటు జగదీష్, వరలక్ష్మి, చిన్నతల్లి, భారతి, సునీత తదితరులు ఉన్నారు.

భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవం

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి సూరిదేముడు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, రాయితీలను వివరించారు సహితవిద్యా ఉపాధ్యాయులు పి.కృష్ణమోహనరావుమాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలకుప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వివరించారు. ప్రతీ మంగళవారం ఫిజియోథెరపీ కూడా చేయబడునని చెప్పారు. ఈకార్యక్రమంలోవెలుగు ఏపిఎం రెడ్డి శ్రీరాములు,మండలంలోని హైస్కూల్స్ పనిచేస్తున్న సహిత విద్య ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

ఆదివారం 04 డిసెంబర్ 2022

క్షయ రోగులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: క్షయ రోగులకు ప్రధాన మంత్రి క్షయ ముక్తా భారత్ అభియన్ పథకం అమల్లో భాగంగా ఎస్.కోట మండలం, కొట్టాం పీహెచ్సీ పరిధిలోని వేములాపల్లి గ్రామ సర్పంచ్ లగుడు సూర్య నారాయణ ఆర్థిక సౌజన్యంతో పౌష్టికాహారాన్ని శనివారం పంపిణీ చేపారు. కొట్టాం ప్రాథమిక ఆరోగ్య అధికారికి డాక్టర్ లావణ్య, సూపర్ వైజర్ శ్రీనివాస్, ఆరోగ్య సిబ్బంది సంతోషి కుమారి, ఏఎన్ఎం నాగరత్నం, ఆశ కార్యకర్త జ్యోతి, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి అభి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీ విజేతలకు వీసీ కట్టిమని అభినందనలు

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: యువత విద్యలోనే కాకుండా క్రీడలలో కూడా రాణించాలని ఈ ప్రాంతం పేరు నిలబెట్టడమే కాకుండా విదేశాలలో కూడా వివిధ పోటీలలో గెలిచి భారత దేశ ప్రతిష్టను ఇనుమడింప జెయ్యాలని సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ తేజస్వి కట్టిమని తెలిపారు. ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని గెలిచిన విజేతలను అభినందించారు. ఈ సందర్భం గా ప్రొఫెసర్ కట్టిమని మాట్లాడుతూ ఫిజికల్ లిటరసీ అందరికి అవసరమని, శారీరక దారుఢ్యం లేనిదే యువత ముమ్ముందు భవిషత్తులో అభివృద్ధి చెందలేరని అందుకే చిన్ననాటినుంచి ఆటపాటల యందు ఆసక్తిని పెంచుకొని తమకు నచ్చిన క్రీడలలో రాణించాలనిమ్ తెలిపారు. అనంతరం క్రీడాకారులకు సహకారం ఇచ్చిన డాక్టర్ బి ఎస్ ఆర్ మూర్తి మరియు తర్ఫీదు నిచ్చిన కొచ్ లు సిఎచ్ రాము, మేనేజర్ ఎం శ్రీనివాస్, ఎం వెంకటేష్, పీ శ్రీను లను అభినందించారు. ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ అధ్యాపకులు, నాంటీచింగ్, విద్యార్థులు పాల్గొని విజేతను అభినందించారు.

ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-వంగర : ప్రపంచ దివ్యాగుల దినోత్సవం ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ దినోత్సవం సందర్భంగా ఎం ఆర్ సి వంగర లో గల భవిత కేంద్రము(ప్రత్యేక పాఠశాల నందు ఎంఇవో అధ్యక్షతన జరిగిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ పండగ సందర్భంగా ఎంపీపీ సురేష్ ముఖర్జీ, సర్పంచ్, ఎంపీటీసీ ప్రతినిధి పారనాయుడు , వంగర ఎం పి పి పాఠశాల హెచ్ ఎం.గోవింద రావు ఇతరు లు ఐఆర్టి ఉపాధ్యాయులు సంగోజి నాయుడు మరియు వరలక్ష్మి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ప్రతీయేడాదిబ్దేంబరు 3న ఈ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు తెలియజేశారు. రాజకీయ, సామాజిక, ఆర్థికసాంస్కృతిక పరంగావికలాంగుల ఎదుగుదలను ప్రోత్సహించేలా ఈ దినోత్సవం ప్రయత్నిస్తుందన్నారు.వికలాంగులకు సమాన అవకాశాలు, హక్కులు కలిపించి వారందరిని సమాజ అభివృద్ధిలో భాగం చేయాలనే లక్ష్యంతో 1976లో ఐక్యరాజ్య సమితి అంగవైకల్యంతో కుమిలిపోవాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం దివ్యాంగులను అన్నిరకాలుగా ప్రోత్సహిస్తోందని స్పష్టం చేస్తున్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రం లోని దివ్యాంగులు ఆత్మ న్యూనతా భావాన్ని పక్కన పెట్టి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే సాధించలేనిది ఏమీ లేదని ఆయన తెలిపారు. అనంతరంఅనంతరం అంగవ్యాకల్యం తో బాధపడుతున్న వారికి బహుమతులను అందజేశారు.

తెర్లాం: మండలంలో శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సంద ర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి నర్సుపల్లి ఉమాలక్ష్మి హాజరయ్యారు, ఎంఈఓ జే త్రినాథ్ పాల్గొన్నారు. వీరితో పాటు సర్పంచ్ బి.రూపవతి, ఉపాధ్యాయల లీడర్లు జి.మును స్వామి,జి.శంకర్ రావు, హెచ్ ఎం మేరీ గ్రేస్, తెర్లాం జెడ్పీ హెచ్ స్కూల్ హెచ్ ఎంఆర్ పాపారావు, ఐఈఆర్టి టీచర్ సూర్యారావు, అంగన్వాడీ స్టాఫ్, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా ప్రభుత్వం

డెంకాడ: దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అన్నారు శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సం సందర్భంగా డెంకాడ భవిత కేంద్రం నందు జరిగిన కార్యక్రములోఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రానికిగాని వికలాంగుల విద్యార్థులకు గాని ఎటువంటి సహాయ సహకారములు అవసరమైన మండల పరిషత్ తరపున సహాయం చేయుటకు సిద్ధంగాఉన్నామని తెలిపారు. పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానోత్సం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో డిడి స్వరూపరాణి పెదతాడివాడ పాఠశాల ప్రిన్సిపల్. సత్యవతి ఐఈఆర్ సిబి రవీంద్ర కే అప్పలరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ పొట్నూరు ప్రమీల

విశాలాంధ్ర-గుర్ల: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ పొట్నూరు ప్రమీల అన్నారు శనివారం మండల కేంద్రంలో రైతు భరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులు, మధ్యవర్తులు, ఆశ్రయించకుండా నేరుగా రైతు భరోసా కేంద్రం అధికారులను సంప్రదించాలని రైతులకు సూచించారు రైతులు ధాన్యం అమ్మి 21 రోజుల్లో రైతు ఖాతాలో నగదు జమవుతుందని తెలిపారు కార్యక్రమంలో వైసిపి నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు, జెడ్పీటీసీ శీర అప్పల నాయుడు, బంగారు నాయుడు, వైస్ ఎంపీపీ తిరుపతిరావు గూడెం సొసైటీ చైర్మన్ వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు అట్టాడ సంధ్యారాణి, సీఈఓ స్వామి, వైసిపి నాయకులు అప్పలరాజు, అప్పల నరసయ్య, వ్యవసాయ అధికారి శ్రీలక్ష్మి, తాసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.

ద్వితీయ శ్రేణి న్యాయస్థానాన్ని తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట పట్టణంలోని ద్వితీయ శ్రేణి న్యాయస్థానాన్ని (సెకెండ్ క్లాస్ కోర్టు) జిల్లాలోని బొబ్బిలికి చెందిన సీనియర్ సివిల్ జడ్జి టి.వాసుదేవన్ శనివారం వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సెకెండ్ క్లాస్ కోర్టులోని రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డుల నిర్వహణ, సెకెండ్ క్లాస్ కోర్టు మేజిస్ట్రేట్ జి.అప్పలనాయుడు, సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సీనియర్ సివిల్ జడ్జి వాసుదేవన్ వెంట జూనియర్ సివిల్ జడ్జి సబ్బవరపు వాణి, ఇన్స్పెక్షన్ స్టాఫ్ ఉపేంద్ర (కొత్తవలస కోర్టు హెచ్సీ) మోహనరావు (ఎస్.కోట కోర్టు సీనియర్ అసిస్టెంట్), ఫస్ట్ క్లాస్ కోర్టు హెచ్సీ సంపత్ ఉన్నారు. ముందుగా ఎస్.కోట కోర్టుకు విచ్చేసిన బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జి టి.వాసుదేవన్ కు జూనియర్ సివిల్ జడ్జి వాణి, కోర్టు ఉద్యోగులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

యువకుడు ఆత్మహత్య



విశాలాంధ్ర-శృంగవరపుకోట: విజయనగరం జిల్లా, శృంగవరపుకోట పట్టణంలోని విజ్ఞానజ్యోతి కాలేజి ప్రకన వున్న బిల్డింగ్ రెండో అంతస్తులో రెడ్డి ఎర్రినాయుడు (25) బంధువులైన వారి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్.ఐ ఎస్.లోవరాజు శనివారం రాత్రి తెలిపారు. మృతుడు స్వగ్రామం ధర్మవరం అని, ఈయన ఆర్థిక ఇబ్బందులు కారణంగా ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. మృతుని తండ్రి వెంకటరావు ఫిర్యాదు మేరకు ఎస్.ఐ లోవరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జయహో బీసీ మహాసభను విజయవంతం చేయాలి

- టిడిపికి ఇదేం కర్మ
- జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: బీసీలకు రాజ్యాధికారంలో అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, క్యాబినెట్లో సుమారు 70 శాతం బీసీలకు చోటు కల్పించి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి, వివిధ కార్పొరేషన్లలో బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వాలు బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే చూసేవని, కానీ బీసీలు అంటే ప్రభుత్వాలకి వెన్నుముక అనే భావనతో జగన్మోహన్ రెడ్డి బిసిలకు ప్రాధాన్యత కల్పించారన్నారు. డిసెంబర్ 7న జరిగే జయహెూ బీసీ మహా సభకు భారీగా తరలి వెళ్లి మహాసభకు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సందేశాన్ని గ్రామస్థాయి మండల స్థాయి మరి జిల్లా స్థాయిలో ప్రజలకు తెలియపరచాలని పార్టీ శ్రేణులను కోరారు. 2014 ఎన్నికల్లో టీడీపీ గెలిచిన అనంతరం ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, వెబ్సైట్ నుంచి మేనిఫెస్టోని తొలగించారని, వారు నేడు రాష్ట్రానికి ఇదేమి ఖర్మ రా బాబు అనే కార్యక్రమాన్ని చేపట్టడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. వాస్తవానికి టిడిపికి ఇదేం కర్మ రా బాబు అనే ప్రజల అంతర్గత భావాన్ని రాష్ట్రానికి ఆపాదిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికలలో హామీ మేరకు మేనిఫెస్టోలో సుమారు 98శాతం నెరవేర్చి గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులకు ప్రజలు అపూర్వ మద్దతు పలుకుతున్న విషయాన్ని తెలుగుదేశం పార్టీ జీర్ణించుకోలేకపోతుందన్నారు.

బాణాదిలో హౌసింగ్ డే

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని బాణాది గ్రామంలో శనివారం జడ్పిటిసి సభ్యులు శానాపతి అప్పారావు ఆధ్వర్యంలో హౌసింగ్ డే కార్యక్రమం నిర్వహించారు. వారంలో ప్రతి శనివారం హౌసింగ్ డే నిర్వహించడం జరుగుతుందని హౌసింగ్ ఏఈ గంట అప్పలనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి పేదవాడు సొంత ఇంటి కల నెరవేర్చేందుకుగాను పేదలకు ఇళ్లస్థల పట్టాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే ఈనెల 21న జరగబోయే సామూహిక గృహప్రవేశాల సమయానికి లబ్ధిదారులందరూ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు.సర్పంచ్ యశోద మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణం నేటికీ పూర్తి చేయకుండా ఉన్న స్థల పట్టాలను రద్దు చేయడం జరుగుతుంది కావున ప్రజలు మేల్కొని ఇల్ల నిర్మాణం ప్రారంభించాలని ఆమె కోరారు. తహశీల్దార్, ఎంపీడీవోలు మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్ళ స్థల పట్టాలకు ప్రభుత్వ భూమి లేకపోవడంతో ప్రభుత్వ సొమ్ముతో స్థలాన్ని కొని పేదలకు పట్టాలు వంపిణీ చేయడం జరిగిందన్నారు. జగనన్న కాలనీలో విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలో మంచినీటి సదుపాయం కూడా జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డి సూర్యనారాయణ,పి.ఆర్ జే.ఈ మహమ్మద్ ఆలీ, ఉపాధి హామీ పథకం ఏపీఓ సన్యాసినాయుడు,విద్యుత్ శాఖ ఏఈ సూరిబాబు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు గ్రామ వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను చిన్నచూపు చూడరాదు...

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణం పోలీస్ లైన్ స్కూల్ భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న చీపురుపల్లి మండల జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష,చీపురుపల్లి మండల సీనియర్ నాయకులు ఇప్పిలి అనంతం, చీపురుపల్లి మండల పార్టీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, యువనాయకులు బెల్లాన వంశీకృష్ణ, చీపురుపల్లి సర్పంచ్ మంగళగిరి సుధారాణి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చీపురుపల్లి మండల పరిధిలో 166 మంది విభిన్న ప్రతిభావంతులు ఉన్నారని వారికి ప్రతి నెల 3000 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అ భగవంతుడు వారికి ఎదో ఒక అంగవైకల్యం ఇచ్చిన కూడా సమాజంలో ఎవరు వారికి చిన్న చూపు చూడకుండా వారికి ప్రభుత్వం అండగా ఉండాలని భవిత కేంద్రలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ భవిత కేంద్రాల ద్వారా చదువుకున్న వారికి ప్రభుత్వం 16 రకాల ఎలెవెన్సులు మరియు అవసరమైన వారికి ఫిజియోథెరపీ కూడా భవిత కేంద్రాల వద్ద కల్పిస్తుందన్నారు.. కొన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు వారికి రేజర్వేషన్ కూడా ఉంటుందని తల్లిదండ్రులు ఇవ్వన్నీ గమనించి వారిని భవిత కేంద్రాలకు పంపించాలని కోరారు... ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండల జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, చీపురుపల్లి మండల నాయకులు ఇప్పిలి అనంతం, చీపురుపల్లి మండల పార్ట్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, యువనాయకులు బెల్లాన వంశీకృష్ణ, సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వైస్ ఎంపీపీ పతివాడ రాజారావు, ఎంపీటీసీ కోరుకొండ దాలయ్య, టెలికామ్ డైరెక్టర్ ఇప్పిలి తిరుమల, మంగళగిరి శ్రీను, స్కూల్ కమిటీ చైర్మన్ సుంకరి శేఖర్ గుప్త, వార్డు మెంబెర్ గవిడి కల్కి పాండ్రంకి వాసు తదితరులు పాల్గొన్నారు...

బీటీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-తెర్లాం: తెర్లాం మండలం అప్పలం పేట గ్రామంలో శనివారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు కోటి రూపాయలు వ్యయంతో అప్పలంపేట గ్రామం నుంచి వంత రాం జంక్షన్ వరకు నూతనంగా నిర్మించబోయే బి.టి.రోడ్డు నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు భూమిపూజ చేశారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్సుపల్లి ఉమాలక్ష్మీ, జడ్పీటీసీ గర్భాపు ఉర్మ,వైస్ ఎంపీపీ చెపేన సత్యనారాయణ, సర్పంచ్ గురవాన పార్వతి,గొలుగు వలస సర్పంచ్ జి.శంకరరావు, బొమ్మి శ్రీనివాసరావు, బోను అప్పలనాయుడు, తెంటు సత్యం నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారమే ప్రభుత్వ ధేయం : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి: సీఎం జగన్మోహన్ రెడ్డిఅదేశాలమేరకు నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా వచ్చిన సమస్యలు పరిష్కరించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు.శనివారం మండలంలోని రంగరాయపురం సచివాలయ పరిధిలో గల చెల్లారపు వలస గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటికి వెళ్లి అవ్వతాతలను,అక్కచెల్లెమ్మలను ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.మూడేళ్ళలో 95 శాతం హామీలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేర్చారని తెలిపారు.ప్రజలు ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని తెలిపే కరపత్రాలను చూపిస్తూ సంక్షేమ పథకాలను గూర్చి ప్రజలకు వివరించారు.గ్రామంలో పలువురు సి. సి.రోడ్డు,ఇల్లు కావాలని ఎమ్మెల్యే ను కోరారు ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలు సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిది శంబంగి వేణుగోపాలనాయుడు,ఎంపీడీఓ అల్లు భాస్కరరావు, వైసీపీ నాయకులు గేదెల సత్యనారాయణ, కోట గోవింద, కొప్పర నారాయణరావు,వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు,ప్రభుత్వ అధికారులు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఏఆర్ పేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-జామి: మండలంలోని అన్నంరాజుపేట పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులనుంచి ధాన్యం కొనుగోలు కేంద్రంశనివారం ప్రారంభమయింది. జెడ్పిటిసి గొర్లె సరయు, ఎంపిపి ఎస్.అరుణల చేతులమీదుగా ధాన్యం ను తూకం వేసి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ ఈఏడాది రైతులకు మిల్లర్లుతో ఇబ్బందులు లేకుండా నేరుగా ప్రభుత్వమే సేకరణ చేస్తోందన్నారు. చెల్లింపులు సైతం త్వరగా జరుగుతుందన్నారు. రైతులు ప్రవేటు వ్యాపారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ జి. హేమంత్కుమార్,ఎంపిడివో ఎం.సతీష్, వ్యవసాయాధికారి పి. కిరణ్కుమార్, పిఎసిఎస్ చైర్మన్ కనకరాజు, స్థానిక సర్పంచ్ చెల్లూరిసూరిబాబు, వైసీపీ నేతలు ఫణిరాజు, పిఎసిఎస్ కార్యదర్శి గురువులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర-గుర్ల: దివ్యాంగ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జడ్పిటిసి శీర అప్పల నాయుడు, వైసీపీ నాయకులు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు గుర్ల విద్యాశాఖ కార్యాలయంలో శనివారం సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ దివ్యాంగులు దినోత్స కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సద్వినిచేసుకోవాలని కోరారు వివిధ రకాల క్రీడల్లో విజేతలైన చిన్నారులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో డీఐడీఐ చైర్మన్ బంగారు నాయుడు, మండల విద్యాశాఖ అధికారి భాను ప్రకాష్, భవిత కేంద్ర ఉపాధ్యాయులు మూర్తి, కుర్మారావు, వెంకటరమణ , విభిన్న ప్రతిభావంతులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

టీడీపీ అధికారంలోకి వస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తాం

మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : టీడీపీ అధికారంలోకి వస్తే గ్రామాల్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. ఎస్.కోట మండలం, బొడ్డవర గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జి.ఎస్.నాయుడు ఆధ్వర్యంలో శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి ముఖ్య అతిథిగా పర్యటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశనంటుతున్నాయని, ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. టీడీపీ శ్రేణులు ఇంటింటా ప్రచారం చేశారు. ఫారం నింపిన తర్వాత మిస్ కాకుండా ఒక మిస్డ్ కాల్ సర్వీస్ 091-92612 92612 ఫోన్ నెంబర్ ఏర్పాటు చేశారని, ఒక మిస్డ్ కాల్ చేయిస్తే మీ సమస్య పార్టీ అధిష్టానానికి వెళ్లినట్టుగా తెలుస్తుందన్నారు. ఈ ప్రచారంలో ప్రజలు వారి వారి సమస్యలను, ఇబ్బందులను మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి దృష్టికి తీసుకువచ్చారు. మళ్ళీ టీడీపీ అధికారంలో రాగానే మీ సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకోని వెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి.ఎస్.నాయుడు, నియోజకవర్గములోని 1వ క్లస్టర్ ఇంఛార్జ్ ఇందుకూరి శ్రీను రాజు, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన అధ్యక్షులు వాకాడ బాలు, బూత్ కమిటీ కన్వీనర్లు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలి

విశాలాంధ్ర-రామభద్రపురం: జగనన్న కాలనీలలో నిర్మితమవుతున్న ఇళ్లను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని బొబ్బిలి హౌసింగ్ డిప్యూటీ ఇంజనీర్ రత్నాకరు అన్నారు. శనివారము తారాపురం గ్రామంలో హౌసింగ్ లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటుచేశారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లు ను లబ్ధిదారులు ఎందుకు కట్టడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వము సిమెంటు, ఇసుక, స్టీలు, వంటి మూడు సరుకులను సమకూరుస్తుందని వాటితో చక్కగా ఇల్లులు నిర్మించుకోవచ్చని అన్నారు. బిల్లులు కూడా సకాలంలో ప్రభుత్వ అందజేస్తుందని తెలిపారు. వచ్చే సంవత్సరం మార్చిలోగా కాలనీలలో ఇల్లు పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమామని, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, విద్యుత్ శాఖ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ చిన్నయ్య, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ అశోకు, ఉపాధి ఏపీఓ సుశీల విఆర్ఓ రాదా, గ్రామ వాలంటీర్లుతదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలు

విశాలాంధ్ర -విజయనగరంటౌన్: జనసేన పార్టీ ఆధ్వర్యంలో క్రిస్టమస్ వేడుకలను పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు కంటోన్మెంట్, ఎల్.బి.నగర్లో శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ వేడుకలుకు ముఖ్య అతిథులుగా ఎం.ఎల్.సీ. పాలకలపాటి రఘు వర్మ, యువనేత గురాన అయ్యలు, జనసేన పార్టీ నాయకులు జమ్ము ఆదినారాయణ, విసినిగిరి శ్రీనివాసరావు, ఎం.సత్యనారాయణ మాస్టారు, రౌతు సతీష్ హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన ఎం.ఎల్.సీ.రఘు వర్మ, యువ నాయకుడు గురాన అయ్యాలు జనసేన నాయకులు, కేక్ ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథిగా హాజరైన రఘువర్మ మాట్లాడుతూ నిన్ను వలే నీ పొరుగువారిని ప్రేమించి,వారు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి తగుసహాయం చేయడంలోనే ప్రేమకు ప్రతిరూపమైన నేను ఉన్నానని ఏసుక్రీస్తుమాటలనును గుర్తుచేస్తూ.. మనం మంచి చేస్తే మనకు మంచే జరుగుతుందని, చెడు చేస్తే మనకి చెడు జరుగుతుందని అంటూ తన సందేశాన్ని అందించారు. జనసేన నాయకులు ఆదాడ మోహనరావు,జమ్ము ఆదినారాయణ, విశినిగిరి శ్రీనివాసరావు,రౌతు సతీష్,ఎం. సత్యనారాయణ, యువనేత గురాన అయ్యలు మాట్లాడుతూ ఏ మతమైనా ప్రేమను పంచమంటుందని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని ,నీతిగా, నిజాయితీగా ముందుకు వెళ్లేవారికి కష్టాలు తప్పవని వారికి భవిష్యత్తులో అంతా మంచే జరుగుతుందని వక్తలు ప్రసంగించారు. అనంతరం వచ్చిన అతిథులకు ప్రేమవిందును ఏర్పాటు చేశారు. హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చ్ పాస్టర్ మోజెస్ ప్రత్యేక సందేశాలను,ప్రార్థనలను నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారీగా జనసేన నాయకులు హాజరయ్యారు.

కొనుగోలు కేంద్రాలపై రైతులను చైతన్య పరచండి

ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు

విశాలాంధ్ర-వేపాడ : ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలపై రైతులకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అన్నారు. మండల కేంద్రం వేపాడ సచివాలయంలో వేపాడ, దబ్బిరాజుపేట సచివాలయ రైతులకు పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుపై మండల అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ధాన్యం సేకరణ రైతు భరోసా కేంద్రాల్లో జరుగుతుందన్నారు.అలాగే ఇదివరకు రైతులు దళారులకు,మిల్లర్లకు, ధాన్యం అమ్మి నష్టపోయేవారన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగ పరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా అగ్రికల్చర్ ఏవో మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధరను రైతులు అందరూ పొందాలని కోరారు.అలాగే గోనె సంచులను రైతులు సమకూర్చుకుంటే ప్రభుత్వం 3.39 పైసలు చెల్లిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, గ్రామ సర్పంచ్ మెలిపాక అర్జునమ్మ,ఎంపీటీసీ గాడి గంగమ్మ,పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు వేచలపు రామ్మూర్తి నాయుడు, పి.ఎ.సి.ఎస్ సీఈఓ అప్పారావు,చామలాపల్లి సర్పంచ్ కోలా నతీష్, తహశీల్దార్ కృష్ణంరాజు,ఎంపీడీఓ పట్నాయక్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-గుర్ల: మండలంలో వల్లపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి సూర్యనారాయణ రాజు శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులు మధ్యవర్తులు నమ్మి మోసపోవద్దు అని సూచించారు మిల్లర్ల వద్దకు తిరగకుండా ప్రభుత్వమే నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు కార్యక్రమంలో సీఈఓ శ్రీను, ప్రకాశం, సర్పంచ్ కృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రతి ఒక్కరు చేయూతనివ్వాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: దివ్యాంగులకు ప్రతి ఒక్కరు చేయూతనివ్వాలని వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ ముళ్ళపూడి సుభద్ర దేవి విజ్ఞప్తి చేశారు. శని వారం పట్టణం లోని బూర్లిపేట ఎమ్మార్వో కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ దివ్యాంగ బాలికల వసతి గృహాన్ని సందర్శించి వారికి ఆటలు పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రపంచ దివ్యంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుభద్రా దేవి మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల మనం చూపవలసింది జాలి, సానుభూతి కాదని, వారికి చేయూతను అందించాలని విజ్ఞప్తి చేశారు. వాకర్స్ క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో దివ్యాంగుల దినోత్సవం నిర్వహణకు అత్యంత ప్రాముఖ్యతనిస్తుందన్నారు. వాకర్స్ గవర్నర్ సూచన మేరకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలను ఈరోజు నిర్వహిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో వనిత వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు సిహెచ్.సాయి సంతోషిణి, బాలికల వసతిగృహం వార్డెన్ రత్నాబాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

ముఖ్యఅతిథిగా జడ్పిటిసి సభ్యుడు వాకాడ

విశాలాంధ్ర-గరివిడి: స్థానిక విద్యా వనరుల కేంద్రం సమీపంలో ఉన్న భవిత కేంద్రం నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గరివిడి మండల జడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు శరీరానికే తప్ప తమ మనసు కి కాదని, ఎంతోమంది దివ్యాంగులు అనేక రంగాల్లో ఇప్పటికి రాణిస్తున్నారని అటువంటి వారందరూ చాలామంది ఆదర్శంగా ఉన్నారని, ప్రభుత్వం దివ్యాంగులకు ఇప్పటికే అధిక మొత్తంలో వారి సంక్షేమానికి డబ్బులు ఖర్చు చేస్తుందని అన్నారు. దివ్యాంగులను అందరూ సామాన్య మానవులు వలె వారిని కూడా ప్రేమ తో అక్కును చేర్చుకోవాలని సమాజమ్ లో వారికి తగిన గుర్తింపును ప్రతి ఒక్కరూ కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి కె.క్రిష్ణం నాయుడు, మండల పరిషత్ ఏఓ కృష్ణమూర్తి ఎంఈఓపి. రామారావు, భవిత కేంద్రం సిబ్బంది, ఐఈడీఎస్ఎస్ టీచర్స్ నారాయణమ్మ, మోహనకృష్ణ, దివ్యాంగ పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టార్గెట్లను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

విశాలాంధ్ర-భోగాపురం: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి మండల స్థాయి అన్నిశాఖల అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. అన్నిశాఖల అధికారులు ఇచ్చిన టార్గెట్లను నిర్ణీతసమయంలో పూర్తిచేయాలని ఆదేశించారు ఉపాధిహామీ, పశుసంవర్ధక, విద్య, శిశు సంక్షేమ, వైఎస్ఆర్ కాంతిపదం ఫిషరీష్, హౌసింగ్, రెవిన్యూ శాఖలకు సూచనలను జారీ చేసారు. అలాగే ప్రతీ శనివారం జరిగే హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా ముంజేరు హౌసింగ్ లేఔట్ ను సందర్శించి అక్కడున్న లబ్ధిదారులకు త్వరితగతిన ఇండ్లను పూర్తిచేయాలని సూచించారు. అనంతరం లింగ వివక్షతను ఇక ముగింపి అనే ర్యాలీని ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద అందరూ మండల స్థాయి అధికారులతో నిర్వహించారు.

ఇదేం కర్మ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-గరివిడి : చీపురుపల్లి నియోజకవర్గం గరివిడి మండలం గొట్టిన గ్రామం, బీజే పాలెం గ్రామాలలో ఆదివారం సాయంత్రం 4:30 కు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జీ కిమిడి నాగార్జున అధ్యక్షతన జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం చేసిన మోసాన్ని, నియంతృత్వ పాలనను, వాళ్ళు రాష్ట్రానికి చేసిన ద్రోహాన్ని ప్రజలకు వివరించి వారి యొక్క అన్ని సమస్యలను అడిగి తెలుసుకొంటారు. కావున ఈ కార్యక్రమం లో గరివిడి మండల లోని ప్రతి గ్రామపంచాయతీ నుండి సర్పంచులు,ఎక్స్ సర్పంచులు,ఎక్స్ ఎంపీటీసీ లు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను.

అర్హులైన యువత ఓటర్లుగా పేరు నమోదు చేసుకోవాలి

తహశీల్దార్ డి.శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : గ్రామాల్లో అర్హులైన యువత ఓటర్లుగా పేరు నమోదు చేసుకోవాలని తహశీల్దార్ డి.శ్రీనివాసరావు కోరారు. ఎస్.కోట పట్టణంలోని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటరు నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఇంటింటికీ వెళ్లి తహశీల్దార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ బీఎల్ ఓ వద్ద ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తులు అందుబాటులో ఉంచామని, 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. తహశీల్దార్ శ్రీనివాసరావు వెంట వీఆర్వోలు కన్నయ్య, రమణ, గుప్తా తదితరులు ఉన్నారు.

రేపు ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఉద్యోగ విజయోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: జిల్లా చరిత్రలో మొదటిసారిగా ఆదిత్య డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ప్లేస్మెంట్స్ ద్వారా అత్యధిక సంఖ్యలో డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించామని ఈ సందర్భంగా సోమవారం టీటీడీ కళ్యాణ మండపంలో ఆదిత్య ప్లేస్మెంట్స్ ఎచీవర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళా శాల ప్రధానోపాధ్యాయులు బి దామోదరరావు తెలియజేశారు. మొట్టమొదటిసారిగా 642 మంది ఉద్యోగాలు సాధించి కళాశాల రికార్డు సృష్టించారన్నారు. ఇన్ని కంపెనీలు డిగ్రీ కళాశాల ప్రాంగణంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించడం ఒక్క రాష్ట్రంలోనే కాక దేశ చరిత్రలో అన్నారు. ప్రస్తుతం విద్యార్థులు ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎక్కువ మంది విద్యార్థులు నాలుగు లేక ఐదు ఉద్యోగాలు సాధించి వారికి ఇష్టమైన ఉద్యోగాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఇటువంటి అవకాశం కేవలం ఆదిత్య డిగ్రీ కళాశాలకే సాధ్యమన్నారు. సోమవారం జరగనున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు గౌరవ అతిథిగా జేసీ మయూర్ అశోక్తో పాటు ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి కూడా హాజరుకా నున్నారని తెలిపారు విద్యార్థులను అభినందిస్తూ వారి తల్లిదండ్రులను సత్కరించే కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

ఈ రీసెర్వే ను రైతులంతా వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-తెర్లాం: శనివారం తాసిల్దార్ డీ.రాజేష్ జగనన్న శాశ్వత బుహక్కు మరియు భూ రక్ష పథకంలో భాగంగా తెర్లాం మండలంలోని డి.గదబవలస గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దారు మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకంలో భాగంగా జరుగుతున్న ఈ రీసెర్వే ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా సర్వే టీము తమ పొలం కి వచ్చేటప్పుడు రైతులు హద్దులను చూపినట్లైనా సమర్థవంతమైన రికార్డును తయారు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

వావిలాపాడు శ్మశానవాటిక రహదారి బాగుపడేనా?

- తుప్పలు, డొంకల నడుమ శ్మశాన రహదారి
- మృతదేహాలకు తరలింపులో తప్పనితిప్పలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

తుప్పలు దోంకలతో నిండిన శ్మశానవాటిక మలమూత్రాలతో నిండిన సి.సి.రహదారి

విశాలాంధ్ర-వేపాడ: నాడు రాజ్యాల నేలేటి శాశించిన మహారాజులకు నేటి ఉన్నతమైన పదవులను అలంకరించిన ప్రజాప్రతినిదుల వరకు చివరికి పుణ్యభూమి(శ్మశానవాటిక)యే గతి అలాంటి పుణ్యభూమికి మనిషి మరణించిన తరువాత మృతదేహంతో అంతిమయాత్రలో పదిమంది పాల్గొని చనిపోయివారు బ్రతివున్నప్పుడు వారి జ్ఞాపకాలు నెమరువేసుకనేది అ పుణ్యభూమిలోనే.అలాంటి పుణ్యభూమిని శుభ్రంగా వుండేలా చూసుకోని అంతిమ యాత్రలో పాల్గొన్న వారికి సౌకర్యం కల్పించాలి.లేకుంటే ఇదేమి కర్మభూమిరా అని అసహ్యించుకుంటారు. మండలంలోని వావిలపాడు గ్రామంలో శ్మశానవాటిక దుస్థితి చూస్తే ఇదేమి కర్మభూమిరా బాబు అని అనకతప్పదు.ఎవరైనా చనిపోతే అంతిమ యాత్రలో పాల్గొనెందుకు ఇరత గ్రామాల నుండి వచ్చినవారితో పాటు గ్రామస్తులు తిట్లు దండకంతో తిట్టుకుంటన్నారు.అటు జిల్లాకి ఇటు మండలాని చివరి గ్రామం వావిలపాడు పేరు గొప్ప ఉరు దిబ్బ అన్న సామేతకు ఏమాత్రం తీసుపోని విదంగా తయారయ్యింది.గత ప్రతిపక్ష టి.డి.పి. హయాంలో మాజీ సర్పంచ్ గండి చిన వేంకటరామయ్య పదవి కాలంలో శ్మశానంలో నుయ్యి మృతదేహంతో వచ్చిన వారు వేచివుండేందుకు విశ్రాంతి గది అలాగే మాజీ ఉప సర్పంచ్ గుంటపల్లి దేముడునాయుడు మృతదేహాలు ధహనసంస్కారాలకు ఒక షేడ్ రెండు స్నానపు గదులు నిర్మాణం జరిపారు.అయితే ప్రస్తుత పాలకులు శ్మశానవాటికకు 150 మీటర్ల సి.సి.రోడ్డు నిర్మించారు.ప్రస్తుతం వావిలపాడు శ్మశానవాటిక తుప్పలు డోంకలతో నిండిపోవడంతో గ్రామంలో ఎవరైనా చనిపోతే వారికి అంతిమయాత్ర చేయాలంటే నరకప్రాయంగా మారింది.మృతధేహాలను ధహనపర్చిన వారి మాట ఎలావున్నా పాస్పు చేయాలంటే గోయ్యి తవ్వేందుకు ఖాళీజాగా లేక మృతుల కుటీంబీకులు తుప్పలు తోలగించి గోయ్యి తవ్వుకోవాల్సిందే లేకుంటే అంతే అన్న చందంగా శ్మశానవాటిక తయారయ్యింది.కాగా శ్మశానవాటికకు వేళ్ళే రహదారి మ్మొత్తం మల మూత్రాలతో నిండి భహిర్భూమిగా మారి శవపేటికతో మృతదేహాన్ని మ్మోసుకేళ్ళే అ నలుగురు వేళ్ళేందుకు ఖాళీ లేనంతగా రహదారి వుందంటే అ శ్మశానం పరిస్థితి ఏలా వుందో అర్దమౌతుంది.గత ఐదేళ్లగా ఈ పరిస్థితి దాపురించిందని వేసవిలో మాట ఏలా వున్నా వర్షాకాలం వచ్చిందంటే నరకం చవిచూడాల్సి వస్తుందని గ్రామస్థులు వాపోతున్నారు. ఇంత తతంగం జరుగుతున్న పంచాయితీ పాలకులకు పట్టిక పోవడం దారుణం. పంచాయితీ పాలకవర్గం పంచాయితీ ద్వారా శ్మశానవాటికలో తుప్పలు డోంకలు తోలగించి శుభ్రం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటీకైనా పంచాయితీ అదికారులు పాలకులు దృష్టి సారించి రహదారిలో మలమూత్రాలుకు వేళ్ళే వారిని నిలువరించాలిని గ్రామస్తులతో పాటు ఇతర గ్రామాల నుండి వచ్చి అంతిమ యాత్రలో పాల్గొనే వారు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయితీ ఇన్చార్జీ కార్యదర్శి అప్పలనాయుడుని వివరణ కోరగా ఈ విషయమై గ్రామస్తులు ఏవరూ నాదృష్టికి తీసుకురాలేదని పంచాయితీ తీర్మానంతో ఉపాధి హామీ పధకం ద్వారా శ్మశానం అభివృద్ధి పనులు చేయించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జగనన్న లేఔట్ లో నిర్మిస్తున్న ఇళ్లను లబ్ధిదారులు సకాలంలో పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ జె రామ అప్పల నాయుడు అన్నారు.శనివారం హౌసింగ్ డే సందర్భముగా మునిసిపల్ పరిధిలోగల పార్వతీపురం -సి లేఔట్ ను సందర్శించి అక్కడ సమస్యలను లబ్ధిదారులకు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు తెలిపిన సమస్యలను సకాలంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ సిబ్బంది, అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద్ కుమార్ తో పాటు పలువురున్నారు.

గృహ నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి

ఎంపీడీవో ఆకిబ్ జావిద్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: గృహ నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలి ఎంపీడీవో ఆకిబ్ జావిద్ అన్నారు. శనివారం మండలంలోని వెంకంపేట గ్రామంలో మండల అధికారుల బృందం పర్యటించి జగనన్న లేఔట్లను పరిశీలించారు. ఇంకా ఇల్లు నిర్మించని లబ్ధాలందరినీ పిలిచి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అఖిబ్ జావిద్ మాట్లాడుతూ ప్రభుత్వము గత మూడేళ్ల క్రితం స్థలాన్ని ఇచ్చి ఇల్లు మంజూరు చేసిందని అదేవిధంగా ఇల్లు కట్టుకోవడానికి కొంత మొత్తాన్ని కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుందని అయినప్పటికీ ఇంతవరకు ఇల్లులు పూర్తి చేయకపోవడంపై కారణాలేటిని లబ్ధిదారులను ప్రశ్నించారు ప్రభుత్వము అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నప్పటికీ లబ్ధిదారులు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందని అందరూ సొంతింటి కలలను నెరవేర్చుకోవాలని అన్నారు. ఇంతవరకు ఎవరైతే ఇల్లులు ప్రారంభించలేదు వారందరినీ ఒక దగ్గర కూర్చోపెట్టి గ్రామ సభను నిర్వహించి సర్పంచ్, ఎంపిటిసి, గ్రామ కార్యదర్శి, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మధ్యన అందర్నీ పేరుపేరునా ఇల్లు నిర్మాణం పై అడిగి తెలుసుకోవాలన్నారు. ఇంకా ఎవరైనా నిర్మాణం ప్రారంభించక పోతే వాటిని రద్దుచేసి మరొకరికి ఇల్లును ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి మండల స్థాయి అధికారుల వరకు అధిగమించేందుకు కృషి చేయాలని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదేవిధంగా గ్రామ పెద్దలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లబ్ధారులకు అవగాహన కల్పించి శత శాతం పూర్తయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్ డి చిరంజీవులు, మండల పంచాయతీరాజ్ శాఖ ఏఈ చంద్రమౌళి వెలుగు ఏపీఎం సురేష్, సర్పంచ్ కృష్ణారావు, చంటి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జోగమ్మపేటలో ఇదేంఖర్మ-మనరాష్ట్రానికి కార్యక్రమం నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని జోగమ్మపేటగ్రామంలో ఇదేంఖర్మ-మన రాష్ట్రానికి కార్యక్రమంను టీడీపి నియోజక వర్గఇంచార్జి బొబ్బిలి చిరంజీవులు ఆద్వర్యంలో శనివారం నిర్వ హించారు. ముందుగా దీనికి సంబంధించి గోడపత్రికలను విడు దల చేశారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి వెళ్లి గతమూ దున్నర ఏళ్లలో వైఎస్సార్సీపీ అన్నివిధాలుగా వైపల్యం చెందిందని తెలి పారు. నిరుద్యోగం, ఆడబిడ్డలకు భద్రత ఏది, బాదుడే బాదుడు, మద్యాంధ్ర ప్రదేశ్, ఊసేలేని అభివృద్ధి, కానరానిరోడ్లు, ఇసుక ఇక్కట్లు, ఏపీరాజదాని ఏది?, అనకొండలా అవినీతి, షాక్ కొట్టించే కరెంటుధరలు, గిట్టనిగిట్టుబాటుధరలు తదితర అంశాలపై ప్రభుత్వ వైపల్యాలను వివరించారు. ఈకార్యక్రమంలో టీడీపీ నేతలు గర్భాపు ఉదయభాను, కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాలనాయుడు, పెంకి వేణుగోపాలనాయుడు, బార్నాల సీతారాం,బోనుచంద్రమౌళి, పైల నాగభూషణరావు, బొమ్మినాయని లక్ష్మణ, బొత్స వెంకటనాయుడు, తిరుపతిరావు,సింహాచలంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

జంతువులపై ప్లాస్టిక్ ప్రభావంపై అవగాహన

విశాలాంధ్ర-డెంకాడ : స్ట్రీట్ ప్లే ద్వారా ప్లాస్టిక్ నిషేధంపై ఎఫ్.వై.ఎఫ్.పీ-ఎం.వీ.జీ.ఆర్ యూనిట్ స్వచ్ఛ భారత్ ప్రచార ప్రాజెక్ట్ వికాస్ 2022లో భాగంగా, ఎఫ్.వై.ఎఫ్.పీ-ఎం.వీ.జీ.ఆర్ యూనిట్ రఘుమండ గ్రామం మరియు జడ్పీ హైస్కూల్‌లో 'క్లీన్ ఇండియా క్యాంపెయిన్, కాలుష్య దినోత్సవాన్ని శనివారం పాటించడం' అనే థీమ్‌తో ప్లాస్టిక్ వాడకం మరియు ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించడానికి వీధి నాటకాన్ని నిర్వహించింది. ఎఫ్.వై.ఎఫ్.పీ (ఫ్రమ్ ది యూత్ ఫర్ ది పీపుల్) కన్వీనర్ కె. సత్యనారాయణరాజు మరియు వాలంటీర్లు రఘుమండ గ్రామం & జడ్పీ హైస్కూల్‌ను సందర్శించి ప్లాస్టిక్ వాడకం, దాని నష్టాలు, మాతృభూమి మరియు జంతువులపై ప్లాస్టిక్ ప్రభావంపై అవగాహన కల్పించారు. దీనికి సంబంధించి, వాలంటీర్లు మార్కెట్ ప్రాంతాలలో ప్లాస్టిక్ కవర్లు మరియు సంచుల యొక్క అధిక వినియోగంపై వీధి నాటకం ఆడారు మరియు కాగితం సంచులు, జనపనార సంచులు మరియు గుడ్డ సంచులు మొదలైన వాటి యొక్క ప్రత్యామ్నాయాల వినియోగాన్ని ప్రోత్సహించారు. వీధి నాటకం ద్వారా, వాలంటీర్లు ప్లాస్టిక్‌ని బాధ్యతారహితంగా చుట్టుపక్కల పరిసరాలలో పారవేయడాన్ని చూపించారు మరియు ప్లాస్టిక్ వినియోగంపై జంతువులపై ప్రభావం చూపుతుంది. కాబట్టి, జంతువులు ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు డస్ట్‌బిన్‌లను ఉపయోగించడం ద్వారా ప్లాస్టిక్ సరైన క్రమపద్ధతిలో పారవేయడం చేయవచ్చని వారు నొక్కి చెప్పారు. వీధి నాటకం సభ్యులు భూమికి ప్రాతినిధ్యం వహించి మరియు ప్లాస్టిక్‌ను అధికంగా ఉపయోగించడం వల్ల కలిగే సమస్యలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. గ్రామస్థులకు, పాఠశాల విద్యార్థులకు వారి జీవితాల్లో ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి తెలియజేసారు. ప్లాస్టిక్ నిర్మూలనకు సంబంధించిన నినాదాలు చేస్తూ గ్రామంలోని వీధుల్లో ఊరేగించారు. ఈ ప్రచారానికి, ఎఫ్.వై.ఎఫ్.పీ కన్వీనర్, కె. సత్యనారాయణరాజు, ఎఫ్.వై.ఎఫ్.పీ వాలంటీర్లు, ఎన్.ఎస్.ఎస్ పీ.ఓ ఎన్. షణ్ముఖ రావు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇల్లు నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయండి

ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు(సతీష్)

విశాలాంధ్ర-వేపాడ: ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వై.యస్.ఆర్.గృహ కల్పనలో భాగంగా మంజూరు చేసిన ఇల్లులను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు(సతీష్)అన్నారు.శనివారం మండలంలోని బల్లంకి గ్రామంలో నవరత్నాలు పేదలందరికి ఇల్లు భాగంగా (హౌసింగ్ డే)కార్యక్రమం గృహ నిర్మాణశాఖ ఏ.ఇ గంటా అప్పలనాయుడు అద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మాణాలు పై దృష్టి సారించి ఇల్లులు నిర్మించుకోవాలని సూచించారు.గ్రామానికి 24మందికి గృహాలు మంజూరు కాగా ఒక ఇల్లు నిర్మాణం పూర్తి కాగా 5గృహాలు పునాదులు నిర్మించారు .మిగిలిన ఇల్లులు ఎందుకు ప్రారంభం కాలేదని ఏం.పి.పి.దొగ్గ సత్యవంతుడు లబ్ధిదారులను అరా తీయగా జగనన్న లేఅవుట్ లో బోరు బావి లేకపోవటంతో నీరు లేక ఇల్లులు నిర్మాణం కష్టంగా వుందని ట్యాంకరుతో నీరు వేయ్యి పెట్టి కోనాల్సిన పరిస్థితి దాపురించిదని లబ్ధిదారులు చెప్పారు. ఈ విషయపై స్పందించిన ఏం.పి.పి.ఉన్నతాధికారులతో మాట్లాడి పది రోజుల్లో బోరు తవ్వించి విద్యుత్ కనెక్షన్ ఇచ్చి లబ్ధిదారులకు నీరు అందించాలని ఆదేశించారు.అలాగే ఏం.పి.డి.ఓ పట్నాయక్ మాట్లాడుతూ వారంలో ఇల్లు నిర్మాణం చేపట్టకపోతే ఇల్లు పట్టాలు రద్దు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఏన్.కృష్ణంరాజు, జేడ్పిటిసి శానాపతి అప్పారావు.వైస్.ఎం.పి.పి అడపా ఈశ్వరరావు, ఏం.పి.టి.సి.లు గొంప తులసి,ఆకుల సత్యనారాయణ సర్పంచ్ బల్లంకి వరలక్ష్మి,నాయకులు శ్రీనివాస్, నూకిరెడ్డి తాతారావు, వి.ఆర్.ఓ. సన్యాసినాయుడు, పంచాయితీ కార్యదర్శి సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తించండి : రొంగలి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తించి రెండో దఫా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, యలమంచిలి నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం పిలుపునిచ్చారు. ఎస్.కోట మండలం, కృష్ణాపురం గ్రామంలో బంధువులు, ఆత్మీయులను జగన్నాథం గురువారం కలిసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అందుతున్న పథకాలను వివరించారు. గ్రామంలో సమస్యలపై చర్చించారు. మీ అందరి భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లు అప్పారావు, పైలా సన్యాసి దేవుడు, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సేవలు వినియోగించుకోవాలి

నోడల్ అధికారి రామచంద్రరావు

విశాలాంధ్ర-పార్వతీపురం /బెలగాం: సచివాలయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సచివాలయాల నోడల్ అధికారి కె.రామచంద్ర రావు అన్నారు. సచివాలయాలు అందిస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన పెంపొందించుటకు కృషి చేయాలని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాల సమన్వయ అధికారి వి. చిట్టిబాబు ఆధ్వర్యంలో కురుపాం, పార్వతీపురం నియోజకవర్గంలో ఉన్న డిజిటల్ అసిస్టెంట్స్, వార్డ్ ఎడ్యుకేషన్ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శిక్షణా కార్యక్రమాన్ని శని వారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ చంద్ర రావు మాట్లాడుతూ సచివాలయంలో సేవలు పొందేవారి సంఖ్య పెరగాలని, సిబ్బంది అందరూ తప్పనిసరిగా విధులకు హాజరు కావలని అన్నారు. రికార్డులు కచ్చితంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. సచివాలయంలో నిర్వహిస్తున్న విస్తృత సేవలపై ప్రజలకు వాలంటీర్ ద్వారా అవగాహన పెంపొందించాలని తెలిపారు. కలెక్టరు నిశాంత్‌కుమార్ కు సచివాలయ వ్యవస్థపై నమ్మకం ఉందని, నమ్మకాన్ని నిలుపుకొనే విధంగా సచివాలయ ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించాలన్నారు. సచివాలయంలో ఉన్న ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఇ -సర్వీస్ లో బిల్స్ పెండింగ్ లో ఉండరాదని, పెండింగ్ లో ఉన్నయడల వెంటనే చెల్లించాలన్నారు. త్వరలోనే నోడల్ అధికారులను నియమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ డి సి ప్రహలాద్, యస్‌బిసిసిడిసి శ్రీను, ఏపీ ఆన్లైన్ డి సి రాజేష్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తామరఖండిలో గడపగడపకు మనప్రభుత్వ కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని తామరఖండి సచివాలయం పరిధిలో తామరఖండి గ్రామపంచాయతీలో మూడో రోజు శనివారం సాయంత్రం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారథ్యంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను,కార్యక్రమాలను వివరించారు.గ్రామాల్లో ఇంకా చేయాల్సిన పనులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు,సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు

దోమల నివారణ చర్యలు చేపడుతున్నాం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: దోమల నివారణ చర్యలు చేపడుతున్నామని ఇన్ ఛార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ధవళ భాస్కరరావు, మునిసిపల్ కమీషనర్ జె. రామ అప్పల నాయుడు అన్నారు. వారిరువురూ సంయుక్తంగా మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో దోమల బెడద తొలగించుటకు, పారిశుద్య పరిస్థితులు నెలకొల్పుటకు పలు చర్యలు చేపట్టడం జరిగిందని వివరించారు. "వెక్టార్ కంట్రోల్ మరియు హైజిన్ యాప్" ను ఏర్పాటు చేసి ఇండోర్ బ్రీడింగ్, ఔట్ డోర్ బ్రీడింగ్, చెత్త కుప్పల తొలగింపు చేపట్టడం జరుగుతోందని వారు వివరించారు. ఇండోర్ బ్రీడింగ్, ఔట్ డోర్ బ్రీడింగ్, చెత్త కుప్పలు, మురుగు నీటి కాలువలు నిర్వహణ, లోతట్టు ప్రాంతాల పరిస్థితి ఎక్కడ ఉన్నా ఏ.ఎన్.ఎం గుర్తించి జియో టాగింగ్ కలిగిన "వెక్టార్ కంట్రోల్ మరియు హైజిన్ యాప్" లో ఫోటోలతో సహా వివరాలు పెట్టిన వెంటనే చర్యలు చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు. ఆయా విషయాలను సంబంధిత వార్డు కార్యదర్శి పరిష్కరించడం, దానిని ఏ.ఎన్.ఎం నిర్ధారణ చేయడం జరుగుతుందని వివరించారు. పార్వతీపుం మునిసిపల్ ప్రాంతంలో సచివాలయ ఏ.ఎన్.ఎంలు 415 అంశాలను యాప్ లో అప్ లోడ్ చేయగా 325 అంశాలను శానిటరీ, అడ్మినిస్ట్రేటివ్ కార్యదర్శులు పరిష్కరించారని వారు వివరించారు."ఫ్రై డే - డ్రై డే" కార్యక్రమాన్ని గ్రామ, వార్డు స్థాయిలో అమలు చేయడం జరుగుతుందని ఇందులో వాలంటీర్లు, ఆశాలు, సచివాలయం ఏ.ఎన్.ఎంలు, ఇతర సిబ్బంది భాగస్వామ్యం అవుతున్నారని తెలిపారు. ఇళ్ళు, వాటి చుట్టు ప్రక్కల పారిశుధ్యం, దోమల పెరుగుదలకు అవకాశం ఉండే గుంతలు, చెరువులు, పగిలిన కుండలు, కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ ఇతర వస్తువులపై అవగాహన కలిగించడం జరుగుతోందని పేర్కొన్నారు. పట్టణంలో నవంబరు మాసంలో ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో 31,064 కుటుంబాలు ఉండగా 21,375 కుటుంబాలలో ఇప్పటి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, 218 చెత్త కుప్పలను తొలగించామని, 208 మురుగు కాల్వలు శుభ్రం చేసామని వివరించారు.యాప్ పై అందరిలో అవగాహనకు జిల్లా స్థాయి కమిటీ సమావేశం తరచూ నిర్వహించడమే కాకుండా, రాష్ట్ర కుటుంబ సంక్షేమ, ఆరోగ్య శాఖ కమీషనర్, ప్రజా ఆరోగ్య శాఖ సంచాలకులు ఎప్పటి కప్పుడు సమీక్షిస్తూ తగు ఆదేశాలు జారీ చేస్తున్నారని వారు వివరించారు. పట్టణంలోని 30 వార్డులలో నిరంతరం ఏంటి లార్వా ఆపరేషన్, ఫాగింగ్ చేయడం జరుగుతుందని మునిసిపల్ కమీషనర్ పేర్కొన్నారు. సెలవు దినాల్లో గ్యాంగు వర్కు ద్వారా చెత్త తొలగిస్తున్నామని తెలిపారు.

నిరుద్యోగులకు వయో పరిమితి పెంచాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి : రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలును పరిష్కరించాలని విజయనగరం జిల్లా టీడీపి అధ్యక్షులు కిమిడి నాగార్జున కోరారు. చీపురుపల్లిలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్, సబ్ ఇన్స్పెక్టర్ నోటిఫికేషన్ లో గరిష్ట వయస్సు వలన నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారు. కానిస్టేబుల్ పోస్టులకు ఓసీ అభ్యర్థులుకు 24 సంవత్సరాలు,ఎస్సీ, ఎస్టీ, బీసీ వికలాంగుల అభ్యర్థులుకు 5 సంవత్సరాలు లు మాత్రమే రిలేషన్స్ ఇచ్చారు. దీనివల్ల గతంలో టిడిపి హయాంలో 2018 సంవత్సరంలో పోలీస్ ఉద్యోగాలు నోటిఫికేషన్ ఇచ్చారు. పోలీస్ కొలువులకు సుమారు 5 సంవత్సరాలు తరువాత ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి వయో పరిమితి తక్కువ ఇవ్వటం వలన గ్రామాలలో పోలీస్ కొలువులకు సన్నద్ధం అవుతున్న నిరుద్యోగులు అర్హత కోల్పోయారు. కావున ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులుఅన్ని వర్గాల నిరుద్యోగులకు 5 సంవత్సరాలు వయోపరిమితి పెంచాలని కోరారు. కార్యక్రమంలో రౌతు కామునాయుడు, దన్నాన రామచంద్రుడు,ముల్లు రమణ,మహంతి అప్పల నాయుడు, దన్నాన సూరప నాయుడు,మహంతి రమణ మూర్తి, సప్ప సూరప్పడు, మీసాల శ్రీధర్ నాయుడు, గడే సన్యాసప్పలనాయుడు, గడే సత్యనారాయణ, కెంబూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి : ఎంపీడీవో అకిబ్ జావిద్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ధాన్యం కొనుగోలుకు రైతు భరోసా కేంద్రాలు సిద్ధంగా ఉండాలని ఎంపీడీవో ఆకిబ్ జావిద్ అన్నారు . శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని జముదాల, బందలిప్పి, చిన్న బండపల్లి రైతు భరోసా కేంద్రాలను ఆయన పరిశీలించి కొనుగోలు కోసం ప్రభుత్వం సరఫరా చేసే పరికరాలు అక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అనేది గ్రామ వ్యవసాయ సహాయకులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఎటువంటి సాంకేతిక లోపాలున్న ఇంకా ఏవైనా పరికరాలు కావాల్సి ఉన్న తక్షణమే తెలియజేయాలని ఎంపీడీవో సూచించారు రైతులు రైతు భరోసా కేంద్రానికి ధాన్యం విక్రయించే సమయంలో ఎటువంటి సమస్యలు లోపాలు ఉండకుండా ఉండాలని అన్నారు దీనిపై గ్రామాల్లో రైతులకు పూర్తిగా అవగాహన కలిగే విధంగా దండోరా కూడా వేయించాలని తెలిపారు రైతులు నమోదు కాబడిన పొలాల వద్ద ఉన్న ధాన్యం అన్ని బాగా సరిపోయినట్లయితే రైతు పొలాల వద్ద నుండే ధాన్యాన్ని తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గన్ని బ్యాగ్స్ రవాణా చార్జీలు పై కూడా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతుల వద్ద నుండి ప్రతి ధాన్యం గింజలు కూడా కొనుగోలు చేసే విధంగా రైతు భరోసా కేంద్రాలు సిద్ధంగా ఉండాలని ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తక్షణమే సంబంధిత శాఖ ఉన్నత అధికారులకు తెలియజేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు గ్రామ పంచాయతీ సెక్రెటరీ తెలియజేశారు రైతులు దళారుల వద్ద గాని మధ్యవర్తుల వద్ద గాని ఈ ధాన్యాన్ని అమ్మకాలు చేయొద్దని రైతు భరోసా కేంద్రాల వద్ద ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధరను పొందాలన్నారు దీనికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు కూడా చేసిందని తెలిపారు ఎంపీడీవో తోపాటు పంచాయతీ సెక్రెటరీ స్వాతి, భాస్కరరావు ,ధనంజయరావు సచివాలయాల సిబ్బంది ఉన్నారు. ...

కాసాపేటలో ధాన్యం నిల్వలు పరిశీలించిన ఆర్డీఓ హేమలత

విశాలాంధ్ర-సీతానగరం: మండలములోని కాశాపేట గ్రామంలోని రైతుల కళ్ళాల్లోని ధాన్యంనిల్వలను ఆర్డీఓ హేమలత శనివారం సందర్శన చేశారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు గూర్చి స్తానిక అధికారులని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా తగుచర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ ఎన్వీ రమణ, మండల వ్యవసాయధికారి అవినాష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేష్, సర్పంచ్ తేలు సత్యం మాస్టారూ, సెక్రటరీ మురళి, గ్రామ రెవెన్యూ అధికారి, రైతులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర-పాలకొండ: చదువుల తల్లి సరస్వతీదేవి విగ్రహం స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సరస్వతీదేవి విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించారు. పూర్వపు విద్యాశాఖ అధికారి ఎంవీప్రసాదరావు, హెచ్ఎం జామి రవి లు ఆవిష్కరణ చేశారు. ఈ విగ్రహం శారధాపీఠం విజయనగరం వారిచే సమకూర్చబడిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరస్వతీదేవి విగ్రహం ఆవిష్కరణ శుభసూచికమని అన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇతర కళాశాలల్లో సరస్వతీదేవి విగ్రహాలు నెలకొల్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాసుదేవరావు, పీవీరమణ, సంపత్‌కుమార్, నదియా, విజయలక్ష్మి, శ్రీనివాసరావు, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ఉద్యోగులకు డ్రెస్ కోడ్ తప్పనిసరి

విశాలాంధ్ర-భామిని: సచివాలయాల ఉద్యోగులందరికి డ్రెస్ కోడ్ తప్పనిసరనీ ఐటిడిఎ పీవో బి.నవ్య అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని కోసలి, చిన్న దిమిలి సచివాలయలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని విధుల్లో ఉన్న ఉద్యోగులంతా డ్రెస్ కోడ్ తప్పనిసరని సూచించారు. అనంతరం చిన్న దిమిలి ఆర్బీకే కేంద్రాన్ని పరిశీలించి ఆర్బీకే ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలని సచివాలయ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి మహేంద్ర, ఎ నాగరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించిన ఎంపీడీవో గీతాంజలి

విశాలాంధ్ర-సీతంపేట: మండలం మర్రిపాడు పంచాయతీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో గీతాంజలి శనివారం పరిశీలించారు. రైతులు పండించుకున్న ధాన్యం పంటను సకాలంలో కొనుగోలు చేసి వారికి గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రభుత్వం ద్వారా కృషి చేస్తామని ఎంపీడీవో తెలిపారు. రైతులు దళారి వ్యాపారులను నమ్మవద్దని, నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం అమ్ముకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు.

చిన్నపిల్లల్లో శ్వాసకోస వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: చిన్నపిల్లల్లో వచ్చే శ్వాసకోశ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యులు టి. జగన్మోహన్ రావు అన్నారు. శనివారం చిన్న పిల్లలకు , గర్భిణీలకు నిర్వహిం చిన సార్వత్రిక టీకా కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. వ్యాక్సిన్ నమోదు కార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూటీకా సమయ తేదీలను స్పష్టంగా కుటుంబ సభ్యులకు తెలియ పర్చాలని సూచించారు.తదుపరి చిన్న పిల్లల్లో శ్వాస కోశ వ్యాధులకు సంబంచిన శాన్స్ ప్రోగ్రాం గురించి అవగాహన అవగాహన కల్పించారు. ఐదేళ్లలోపు పిల్లలను త్వరితగిన ఈ ఆరోగ్య సర్వే చేసి వివరాలను సాన్స్ యాప్ లో నమోదు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పుష్ప, జయ గౌడ్ దుర్గారావు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఈఓ, డిప్యూటీ విద్యాశాఖాధికారి పోస్టులు రెగ్యులర్ విధానం లో భర్తీ చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, డిప్యూటీ విద్యాశాఖ అధికారి పోస్టులను ఫుల్ అడిషనల్ చార్జ్ (ఎఫ్ఏసీ) విధానంలో కాకుండా రెగ్యులర్ విధానములో భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్ విద్యాశాఖలో ఖాళీగా ఉన్న ఎంఈఓ, డిప్యూటీ డీఈవో ఖాళీలు భర్తీ చేయమని గతంలో ఇచ్చిన ఆదేశాలను అనుసరించి ఎఫ్ఎసి పద్ధతిలో అర్హత ఉన్న ప్రభుత్వ యాజమాన్య ప్రధానోపాధ్యాయులను అదనపు బాధ్యతలతో ఎంఈఓ డిప్యూటీ డిఇఓ పోస్టులలో భర్తీ చేశారు.అయితే ఈ పోస్టులను రెగ్యులర్ విధానం లో భర్తీ చేయకపోవడం వలన జోడు పదవుల భారం ఎక్కువ అయి, అటు మండల విద్యాశాఖాధికారి,ఇటు హైస్కూల్ హెచ్ ఎం లుగా విధులను నిర్వర్తించడం కష్టతరముగా ఉన్నందున రెండు పోస్టులకు తగిన న్యాయం జరగడంలేదు. అందువలన,వారిని ఒక పోస్టులో మాత్రమే రెగ్యులర్ గా నియమించేటట్టుగా చేసి,రెండవ పోస్టులో ఫీడర్ కేడర్ లో వున్న స్కూల్ అసిస్టెంట్ లకు పదోన్నతులు కల్పిస్తే ఆ పోస్టులు భర్తీ అవుతాయని, అప్పుడు ఎంఈఓ డిప్యూటీ డిఈఓ పోస్టులకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు.ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని విద్యాశాఖా మంత్రి మరియు విద్యాశాఖ ఉన్నత అధికారులు వెంటనే తగిన చర్యలు చేపట్టి, ఆయా పోస్టులలో అర్హతవున్న ఉపాధ్యాయులను నియమించి విద్యాప్రమాణాలను మెరుగుపరచాల్సిన బాధ్యత నెరవేర్చాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం పక్షాన సామల సింహాచలం ప్రభుత్వాన్ని కోరారు.

గ్రూపు రాజకీయాలపై అదిష్టానానికి ఫిర్యాదు

ఎమ్మెల్సీ శత్రుచర్ల ముంగిట తెలుగు తమ్ముళ్లు బాహాబాహీ

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం నియోజకవర్గంలో టీడీపీ గ్రూపు రాజకీయాలు కారణంగా నాయకులు ,కార్యకర్తలు పరిస్థితి అడకత్తెర లో పోకచక్క లా తయారైంది... ఆఖరికి నియోజకవర్గంలో సమన్వయ లోపం కారణంగా జరుగుతున్న వెనుక బాటు తనంపై పలుమార్లు ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు ,పరిశీలకుడు గంటా నూకరాజు ,పొలిట్ బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి లకు అనేక మార్లు పిర్యాదు చేసిన పెడచెవిన పెట్టడంతో కురుపాం మండల నాయకులు మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య ఆద్వర్యంలో లిఖితపూర్వకంగా తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా. చంద్రబాబు నాయుడు ,రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ,కార్యదర్శి నారా లోకేశ్ లకు పిర్యాదు గురువారం పిర్యాదు చేసారు. లేఖలో పేర్కొన్నా అంశాలపై మాజీ ఎఎంసి ఛైర్మన్ కోలా రంజిత్ కుమార్ ,మాజీ ఎంపీపీ జివి రమణమూర్తి లు మధ్య మాటలయుద్ధం తారాస్థాయికి చేరింది... వెంటనే శత్రుచర్ల ముందే బాహాబాహీ కి దిగారు. ఈసందర్భంగా శత్రుచర్ల విజయరామరాజు మాట్లాడుతూ నచ్చితే తన వెంట రావాలని లేదంటే మానేయ్యండీ....అందరికీ కలుపుకుని వెళ్లాల్సిన అవసరం లేదని తెగేసి చెప్పారు. చేసేదేమీ లేక నిరుత్సాహం తో కురుపాం మండల నాయకులు వెనుదిరిగారు. ఇలా గ్రూపుల గా తెలుగు దేశం పార్టీ ఎలక్షన్ కి వెళితే తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని వారంతా ఆవేదన వ్యక్తంచేశారు... అలాగే మరికొందరు ఇదంతా కోట కి పదవి కొనసాగాలనే దురుద్దేశ్యం తోనే ఇలా గ్రూపు రాజకీయాలు చేస్తున్నారనీ బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు.

గిరిజన గ్రామాలకు రోడ్లు వేయండి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: జిల్లాలోని గిరిజన గ్రామాలకు రోడ్లు వేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర కమిటీ అధ్యక్షులు టి సాయిబాబు, నాయకులు ఆరికప్రభాకరావు, ఉర్లక నాగార్జున, రాయల ఆనందరావు డిమాండ్ చేశారు. శనివారం ఈ సందర్భంగా సాయిబాబు నాయకులు విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం మండలం గోచెక్క పంచాయతీలో లిడికివలస గ్రామంలో 2 కిలోమీటర్లు ,కొత్తలిడికివలస నుండి టొంకి వరకు 2కిలోమీటర్లు, కొనరవానివలసలో సుమారు 01 కిలోమీటర్లు డి.కె పట్నం పంచాయతీ లో తాడంగి వలస, బొడ్డవలస 01 కిలోమీటర్ల చొప్పున అడారు పంచాయతీలో గుడారివలస, జిల్లేడువలస 1/2కిలోమీటర్ల ఒడిశా బోర్డర్ వరకు రోడ్డు వేసి కల్వర్టు వేయాలన్నారు. అటు ఒడిశా ప్రభుత్వం నారాయణ పట్నం నుంచి ఆంద్రా బోర్డర్ జిల్లేడు వలస వరకు డబుల్ లైన్ రోడ్డు వేస్తున్నారు కావున జిల్లేడు వలస రోడ్డు కల్వర్టు పూర్తి చేస్తే ఆంద్రా-ఒడిశా రవాణా వాణిజ్య సౌకర్యం సులభతరం అవుతుంది. కావున పార్వతీ పురం శాసనసభ సభ్యులు అలజంగి జోగారావు ఈప్రాంత అభివృద్ధికి దృష్టిసారించాలని కోరుతున్నామన్నారు.

గృహ నిర్మాణాల పూర్తికి అధిక ప్రాధాన్యత

మండల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన దొర

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్రంలో గృహ నిర్మాణాల పూర్తికి, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయింపుకి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మండల స్పెషల్ ఆఫీసర్ బి.సుదర్శన దొర స్పష్టం చేశారు. ఎస్.కోట మండలం, మూలబొడ్డవర పంచాయితీ అమ్మపాలెం, కిల్తంపాలెం పంచాయితీ కాపుసోంపురం గ్రామాల్లో శనివారం హౌసింగ్ డే నిర్వహణలో భాగంగా లబ్దిదారుల్లో ప్రేరణ కలిగించే కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. బొడ్డవర పంచాయితీ పరిధిలో ఇళ్ల స్థలాల కేటాయింపునకు అవసరమైన స్థలాన్ని పరిశీలించి లబ్ధిదారులకు కేటాయించాలని వైస్ ఎంపీపీ సుధారాజు కోరారు. ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, బొడ్డవర పంచాయితీ సర్పంచ్ దేవాపురపు మీనా, ఎం.పి.టి.సి లక్ష్మి, కిల్తంపాలెం సర్పంచ్ ఈశ్వరరావు, నాయకులు మురళీరాజు, కేతా వీరన్న, గృహనిర్మాణశాఖ సిబ్బంది, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

భారతదేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతదేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ బాబు రాజేంద్రప్రసాద్ రాష్ట్రపతి కాకముందే భారత స్వతంత్ర ఉద్యమంలో తనదైన శైలిలో ఉద్యమానికి పాటుపడ్డారని, గాంధీజీ స్ఫూర్తితో స్వతంత్ర ఉద్యమంలో అడుగుపెట్టి సహాయ నిరాకరణ, దండి సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. చరిత్ర ఉపన్యాసకులు చల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ మహాశక్తి అని భారత స్వతంత్ర ఉద్యమంలో అతని పాత్రను వివరించారు.

...